క్లుప్తంగా

ఆదిత్యున్ని దర్శించుకున్న డీటీసీ



చంద్రశేఖరరెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న కృష్ణమాచార్యులు

అరసవల్లి : ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎ.చంద్రశేఖరరెడ్డి గురువారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు.అర్చకులు ఇప్పిలి క్షేమేంద్ర శర్మ, పార్థసారథి పాల్గొన్నారు.

చంద్రబాబు మహిళా ద్రోహి



టి.కామేశ్వరి

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ చేయూత డబ్బులు పడకుండా చంద్రబాబు అండ్ కో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసి మహిళల ఉసురుపోసుకున్నారని వైఎస్సార్ సీపీ మహిళా కార్యదర్శి టి.కామేశ్వరి గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. సీఎం జగన్‌ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకే అడ్డదారులు తొక్కుతున్నారని దుయ్యబట్టారు. జగనన్నకి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక గోపాలపురం శాసనసభ్యురాలు తానేటి వనితపై, విశాఖపట్నంలో గిరిజన మహిళపై దాడి చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబుకు మహిళలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

198 మద్యం బాటిళ్ల పట్టివేత

రణస్థలం: లావేరు మండలం బెజ్జిపురం కూడలిలో అక్రమంగా తరలిస్తున్న 198 మద్యం బాటిళ్లను రణస్థలం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఈబీ ఎస్సై రవిప్రసాద్ తెలిపారు.నిందితుడు కోసం గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

కూటమి కుట్రలు.. ఫలించవు



- ఎచ్చెర్ల నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీదే విజయం
- ఐదేళ్ల పాలనలో సాగునీరు, మౌలిక వసతులు కల్పనకు ప్రాధాన్యమిచ్చా
- 'సాక్షి' ఇంటర్వ్యూలో ఎచ్చెర్ల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల క్యాంపస్:

ఎంతమంది ఏకమైనా, ఎన్ని పార్టీలు కూటములుగా వచ్చిన ఈ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆపలేవని ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో తాను చేసిన అభివృద్ధి, సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను తప్పక గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత సిటింగ్ ఎమ్మెల్యేగా ఉన్న కిరణ్ గురువారం 'సాక్షి'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

ప్రశ్న: నియోజకవర్గంలో సంక్షేమాభివృద్ధిపై మీ స్పందన?

జవాబు: రూ. 365 కోట్లతో బుడగుట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరుగుతుంది. తోటపల్లి కాలువను రూ.200 కోట్లతో అభివృద్ధి చేశాం. మడ్డువలస, నారాయణపురం కుడికాలువల కిందశివారు భూములకు సైతం సాగునీటిని అందజేశాం. పరిశ్రమల్లో స్థానిక యువకులకు ఉద్యోగాలు కల్పించాం. ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల్లో రూ.882 కోట్లు మేర అభివృద్ధి చేశాం. రూ.1578 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు చేరాయి. దీంతో పేద ప్రజలు జీవితాలు మారాయి. ఇటువంటి ప్రభుత్వాని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. మాకు మరో అవకాశం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

ప్రశ్న: కూటమి మ్యానిఫెస్టో, సూపర్‌సిక్స్‌పై మీ అభిప్రాయం?

జవాబు: కూటమి మేనిఫెస్టోపై ప్రధాని నరేంద్రమోదీ ఫొటో లేదు. అంటే కేంద్ర మద్దతు మేనిస్టోకు లేనట్లే. ఇక చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. అధికారంలో రావటం కోసమే ఇన్ని తప్పుడు హామీలు ఇచ్చారన్న విషయం ప్రజలకు తెలుసు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు డ్వాక్రా మహిళల రుణమాఫీ, రైతు రుణమాఫీ వంటివి అమల్లో విఫలమయ్యారు. దీంతో 23 సీట్లుకు పరిమితమయ్యారు. మళ్లీ అదే పరిస్థితి ఎదురవుతుంది. సూపర్ సిక్స్ గోల్డెన్ డకౌట్‌గా మిగలడం ఖాయం.

ప్రశ్న: వైఎస్సార్ సీపీ నవరత్నాలు ప్లస్ హామీలపై మీ స్పందన?

జవాబు: ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసి ప్రజల్లోకి వెళుతున్నాం. ప్రతి పథకంలో గతం కంటే పెరుగుదల ఉంటుంది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట తప్పరు. తప్పుడు హామీలు ఇవ్వరు. ఇచ్చిన హామీలు మేరకు అమ్మ ఒడి, సామాజిక ఫించన్లు, సున్నా వడ్డీ రుణాల పెంపు.. ఇలా అన్నీ అమలు చేస్తారు.

ప్రశ్న: నియోజకవర్గ అభివృద్ధిపై మీ అభిప్రాయం?

జవాబు: గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాయి. గతంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు పెత్తనం లేదు. ఇప్పుడంతా అర్హతే ప్రామాణికం. గ్రామాల్లోకి వెళితే అధునాతన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు వంటి అనేక భవనాలు కనిపిస్తున్నాయి. కళ్ల ముందే అభివృద్ధి దర్శనమిస్తోంది. సీసీ రోడ్లు, డ్రైనేజ్‌లు వంటివి ప్రతివీధిలోనూ నిర్మించాం.

ప్రశ్న: భవిష్యత్ లక్ష్యాలు?

జవాబు: సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతాయి. కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తాం. నియోజకవర్గంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా. రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిపెడతా. రణస్థలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు కృషిచేస్తాం. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం, రాజీవ్ గాంధీ సాంకేతిక వైజ్ఞానిక విశ్వవిద్యాలయం ప్రగతికి కృషి చేస్తాను.

ప్రశ్న: మీ విజయావకాశాలు ఎలా ఉన్నాయి?

జవాబు: శతశాతం నేనే గెలుస్తా. అత్యధిక మెజారిటీ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ఈ ఐదేళ్లూ నియోజకవర్గంలో నిరంతరం ప్రజల్లో ఉన్నాం. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. గతంలో గెలిచిన ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో కనిపించేవారు కాదు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా నేను మాత్రం 365 రోజులూ ప్రజలకు అందుబాటలోనే ఉన్నాను.

సుందర శ్రీకాకుళం



శ్రీకాకుళం నగర పరిధిలోని కొత్తపేటలో నిర్మించిన పార్కు

- కార్పొరేషన్‌లో అభివృద్ధి జోరు
- పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పన
- మంత్రి ధర్మాన చొరవతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం



శ్రీకాకుళం/శ్రీకాకుళం(పీఎన్ కాలనీ): శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో మంత్రి ధర్మాన ప్రసాదరావు మరోసారి తనదైన ముద్ర కనబరిచారు. స్వాగత ద్వారాల నుంచిన మీకృత కలెక్టరేట్ వరకు, పెద్ద బజారు నుంచి పెద్దాస్పత్రి వరకు.. అన్నింటా ఈ ఐదేళ్లలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చారు. ఓ వైపు సీఎం వైఎస్ జగన్ సర్కారు సంక్షేమాలతో సామాన్యుడిని ఆదుకుంటే.. మరోవైపు ధర్మాన ప్రసాదరావు స్థానిక సమస్యలు పరిష్కరిస్తూ, పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించారు.

ఆస్పత్రుల ఆధునీకరణ..

దివంగత నేత వైఎస్సార్ శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో రిమ్స్‌ను ఏర్పాటు చేసిన తర్వాత దాని గురించి అంతగా పట్టించుకున్నది వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రమే. రూ.70 కోట్లతో అదనపు భవనాలు, ఎంఆర్ఐ, సీఆర్మ్, ఏఆర్మ్ వంటి అధునాతన యంత్రాలను సమకూర్చారు. అత్యవసర మందులతో పాటు కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, ఆంకాలజీ వంటి విభాగాలను ప్రవేశపెట్టి 40కి పైగా వైద్యుల పోస్టులు, 200 వరకు బోధనేతర సిబ్బంది పోస్టులను నియమించారు. ఈ కారణంగా వంద వరకు ఉన్న వైద్య సీట్లు 150కి, మూడు వరకు ఉన్న పీజీ సీట్లు 65కు పెరిగాయి. రిమ్స్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సులను మంజూరు చేయటమే కాకుండా రూ.3కోట్లతో శాశ్వత భవనాలను నిర్మించారు. శ్రీకాకుళం నగరంలో ఐదు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలకు రూ.4.19 కోట్లు మంజూరు చేశారు.

సమీకృత కలెక్టరేట్

అప్పట్లో వైఎస్సార్ జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణానికి రూ.100 కోట్లు వరకు మంజూరు చేయగా ఆ తర్వాతి ప్రభుత్వాలన్నీ నిర్లక్ష్యం వహించాయి. వైఎస్ జగన్ కలెక్టరేట్ నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.40కోట్లు మంజూరు చేయటంతో పనులు తుది దశకు చేరుకున్నాయి.

అభివృద్ధి పనుల్లో కొన్ని..

- శ్రీకాకుళం నగరంలో రూ.25.92 కోట్లు వెచ్చించి 30.55 కిలోమీటర్ల దూరం సిమ్మెంటు రోడ్లు నిర్మించారు.
- శ్రీకాకుళంలో రూ.6.80 కోట్ల ఖర్చుతో 8.5 కిలోమీటర్లు తారు రోడ్లను నిర్మించారు.
- పొట్టి శ్రీరాములు మార్కెట్ రూపురేఖలు మార్చారు.
- నగరంలోనికి ప్రవేశ ప్రాంతాలుగా ఉన్న ఐదు చోట్ల ద్వారాలు నిర్మించేందుకు రూ.75 లక్షలు ఖర్చు చేశారు. రూ.2.85 కోట్ల ఖర్చుతో పార్కులను అభివృద్ధి చేశారు.
- సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు రూ.కోటి నిధులు ఖర్చు చేశారు.
- కోడి రామ్మూర్తి స్టేడియం నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరు చేశారు.
- నగరంలోని డేఅండ్‌నైట్ జంక్షన్ సమీపంలో అత్యాధునిక శ్మశాన వాటికను రూ.1.47 కోట్లతో నిర్మించారు.
- నగరంలోని పొన్నాడ వంతెన సమీపంలో మురుగునీటిని శుద్ధి ప్రాజెక్టును ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకు రూ.3 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. కార్పొరేషన్‌లో రూ.6.54 కోట్లతో నగరంలో సీసీ డ్రైనేజీ నిర్మాణం పట్టారు.



బైరివానిపేట వద్ద ప్రవేశ ద్వారం



నగరంలోని రామకృష్ణానగర్‌లో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం

ఫ్యాన్ ప్రభంజనం ఖాయం

- చంద్రబాబుకు శ్రీకాకుళంపై అభిమానం లేదు
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



అరసవల్లిలో మంత్రి ధర్మాన ప్రసాదరావుకు పూలమాల వేసి స్వాగతం పలుకుతున్న అభిమానులు



కొర్లాం పంచాయతీ సీపానపేట, చినతోనంగి గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): చంద్రబాబుకు ఈ ప్రాంతంపై అభిమానం లేదని, మన శ్రీకాకుళం జిల్లాను బాగు చేయాలన్న తలంపు లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం నగర పరిధిలో అరసవల్లి, పొట్టి శ్రీరాములు మార్కెట్, దమ్మల వీధి, గుడిధుల్లో గురువారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన మాట్లాడుతూ ఎంపీగా పనిచేసిన రామ్మోహన్‌నాయుడు, మంత్రులుగా పనిచేసిన అచ్చెన్నాయుడు, నారాయణలు జిల్లాకు ఏం చేశారో చెప్పాలన్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, రామోజీల అబద్ధాలను నమ్మేస్థితిలో ప్రజలు లేరన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, తెలుగు సూర్యనారాయణ, గంగు శారద, వై.గాయత్రి, పిట్ట దామోదరరావు, కోణార్క్ శ్రీను, తైక్వాండో శ్రీను, రుప్ప శేషగిరి, అంధవరపు రామ, పిల్లల నీలాద్రి, బుర్రా వెంకటరావు, గుమ్మా నగేష్, తెన్నేటి సునీల్‌శర్మ, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, కస్పా శ్యామలరావు, కన్నబాబు, గాంధీ, బిర్లంగి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గార: మత్స్యకారులకు అండగా నిలిచింది జగన్ ప్రభుత్వమేనని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం గార మండలం మొగదాలపాడు, ఆమదాలపాడు, పేర్లవానిపేట, వత్సవలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, పేరాడ తిలక్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గొండు రఘురామ్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, పార్టీ కన్వీనర్ పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, పుల్లటి నాగేశ్వరరావు, జల్లు రాజీవ్, మార్పు పృథ్వీరాజ్, పీస శ్రీహరిరావు, సర్పంచ్ తెలుకోటి అప్పారావు, చీకటి దాసీలు, చీకటి శ్రీరాములు, చీకటి గురుమూర్తి, కుత్తుము బాలరాజు, తామాడ సూరిబాబు, తామాడ అప్పలరాజు, కర్రి జగన్నాథం, శ్రీరాం రమణ, తామాడ నారాయణరావు, తాతారావు, ఎస్. దాలిరాజు, తెలుకోటి నారాయణరావు పాల్గొన్నారు.



వత్సవలస రోడ్‌షోలో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు



కె. మత్స్యలేశంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



శ్రీకూర్మంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఏఎంసీ చైర్మన్ బరాటం నాగేశ్వరరావు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

శ్రీకాకుళం అర్బన్: ఓటు హక్కు ఆవశ్యకతలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద ఈశ్వర్ ఆర్ట్స్ అండ్ డిజిటల్స్ ఆరోహి కళాక్షేత్రం ఆధ్వర్యంలో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఓటు మన హక్కు అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. కార్యక్రమంలో నిర్వాహకులు సోడవరం ఈశ్వరరావు, పెంకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

చంద్రబాబుతో ప్రయోజనం శూన్యం

శ్రీకాకుళం రూరల్: చంద్రబాబుతో రాష్ట్రానికి ఒరిగేదేమీ లేదని భారతీయ చైతన్య యువజన పార్టీ శ్రీకాకుళం ఎమ్మెల్యే అభ్యర్థి పానీల ప్రసాద్, ఎంపీ అభ్యర్థి బోరుభద్ర చంద్రకళ ధ్వజమెత్తారు. ఈ మేరకు గురువారం పెదపాడు ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఇంటింటా ప్రచారం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం రూరల్ మండలం కునుకుపేట, కిల్లిపాలెం, కల్లేపల్లి గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి అంబటి కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి పేడాడ పరమేశ్వరరావులను గెలిపించాలని కోరారు.

వాడవాడలా ఫ్యాన్ హవా

- వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం పాతర్లపల్లి, నారువ, మెంటాడ, రణస్థలం, కోష్ట పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు ఎన్ని ధనుంజయరావు, మాజీ ఎంపీపీ గొర్లె విజయకుమార్, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నారువ, మెంటాడ నాయకులు ఆర్.ఎస్.రెడ్డి, పాల రామసూరి, రాము, పిన్నింటి లక్ష్మునాయుడు, కరిమజ్జి భాస్కరరావు, మజ్జి రమేష్, పైడి శ్రీనివాసరావు, పిషిణి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



రణస్థలం: నారువలో ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల: ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీతో వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి శ్రీదేవి, ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ సతీమణి పరిమళలు కోరారు. గురువారం లావేరు మండలం బుడుమూరు, కూనపువానిపేట, బొంతువలస, సెగిడిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు.



ఎన్‌జీఆర్‌పురం ఇంటింటి ప్రచారంలో బెల్లాన శ్రీదేవి, గొర్లె పరిమళ, పిన్నింటి రజిని



ఫరీదుపేట పంచాయతీ ఉషోదయ కాలనీలో ఇంటింటా ప్రచారం

ఎచ్చెర్ల క్యాంపస్:మండలంలోని ఫరీదుపేటలోని ఉషోదయ కాలనీ, సంతసీతారాంపురం, కుప్పిలి గ్రామాల్లో మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దనరెడ్డి, అప్పారావు రెడ్డి, సర్పంచ్ కొత్త కోట పూర్ణచంద్రరావు, మొదలవలస కృష్ణారావు, సత్తారు గోపి, అన్నెపు గోవిందరావు, గవిరెడ్డి రవి వైఎస్సార్ సీపీ తరపున ప్రచారం నిర్వహించారు.

రణస్థలం: విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ సతీమణి బెల్లాన శ్రీదేవి, ఎమ్మెల్యే గొర్లె కిరణ్ సతీమణి పరిమళ, రణస్థలం ఎంపీపీ పిన్నింటి రజిని మండలంలోని ఎన్‌జీఆర్ పురం, జీరుకొవ్వాడ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మార్గమధ్యలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ముగ్గురు యువకులకు గాయాలయ్యాయి. ఇది గమనించి వెంటనే కారు ఆపి ఆస్పత్రులకు తరలించి ఔదార్యం చాటుకున్నారు.



ఎచ్చెర్ల: బుడుమూరులో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న గొర్లె పరిమళ



జి.సిగడాం: సీతారాంపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



జి.సిగడాంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్